క్లుప్తంగా

దుర్గమ్మను దర్శించుకున్న ఈవో శ్రీనివాస్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఈవోగా నియమితులైన ఎం.శ్రీనివాస్ గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం 11.30 గంటలకు ఆలయానికి విచ్చేసిన ఆయన నేరుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన శ్రీనివాస్‌ను ఆలయ సిబ్బంది ఎవరూ గుర్తించలేదు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వైదిక కమిటీ సభ్యుడు శంకరశాండిల్యను కలిసి మాట్లాడారు. అనంతరం ఆయన నేరుగా సెక్రటేరియట్‌కు వెళ్లినట్లు సమాచారం

ఇంధనం ఆదా చేసిన డ్రైవర్లకు పారితోషికాలు



ఆటోనగర్(విజయవాడతూర్పు): ప్రతి నెలా ఇంధనం ఆదా చేసిన ఆర్టీసీ డ్రైవర్లకు పారితోషికం అందజేస్తున్నట్లు ఆటోనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.ప్రవీణ్‌కుమార్ చెప్పారు. స్థానిక డిపో ఆవరణలో సెప్టెంబర్ నెలకు సంబంధించి ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లకు ఆయన గురువారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ప్రతి నెలా డ్రైవర్లు చాకచక్యంతో బస్సును నడిపి ఇంధనం పొదుపు చేస్తున్నారన్నారు. ఇక్కడ పనిచేసే డ్రైవర్లు ఆర్టీసీకి ఆదాయం తీసుకువచ్చే విధంగా ఇష్టపడి పని చేయాలని చెప్పారు. ఇంధనం పొదుపు చేసే విధానాలపై డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా స్టోర్స్ డైరెక్టర్ల ఎంపిక

ఆటోనగర్(విజయవాడతూర్పు): జవహర్ ఆటోనగర్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్స్ డైరెక్టర్లుగా ఐదుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు స్టోర్స్ చైర్మన్ వేమూరి సామ్రాట్‌కుమార్ గురువారం తెలిపారు. గతంలో పని చేసిన డైరెక్టర్ల పదవీకాలం ముగిసింది. మరలా డైరెక్టర్ల ఎన్నిక జరపాల్సి ఉండగా.. పోటీకి ఎవ్వరు లేకపోవడంతో కొత్తగా మరో ఐదుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. వార్డు నంబర్లు 2, 9, 19, 24, 25 కు సందడి రమేష్, కొమ్మిడి శ్రీనివాసరెడ్డి, యర్రంశెట్టి వెంకట నాంచారయ్య, డాక్టర్ అబ్దుల్ కలాం, కొండెపాటి మోహనరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఆఫీస్ బ్యారర్లుగా మరో ఐదుగురిని ఎన్నుకున్నామని చెప్పారు.

నేషనల్ క్రికెట్ లీగ్‌కు సిద్ధార్థ స్కూల్ విద్యార్థుల ఎంపిక



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఈ నెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న నేషనల్ క్రికెట్ లీగ్‌కు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సీతారామయ్య తెలిపారు. నేషనల్ క్రికెట్ సెలెక్షన్స్ అండర్-14 లెవల్‌లో కె.పూజిత్, ఆర్.శివ, హిత్‌జైన్, వై.ఆదిత్య ఉదయ్, ఎ.లిఖితాక్స్, అండర్-16 విభాగంలో జె.గౌతమ్, ఎ.ప్రణయ్, వైవీ.శ్రీమంత్ ఎంపికయ్యారన్నారు. తాడేపల్లిగూడెంలోని ఎక్సస్ అకాడమీలో ఈ ఎంపికలు జరిగాయన్నారు. నేషనల్ క్రికెట్ లీగ్‌కు ఎంపికైన విద్యార్థులను స్కూల్ ఆవరణలో వైస్ ప్రిన్సిపాల్ మేరీ, కోచ్ డి.భీమారావు గురువారం అభినందించారు.

మానవత్వం చాటిన గుణదల పోలీసులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): గుణదల పోలీసులు మానవత్వం చాటుకున్నారు. గుణదల ఉలవచారు కంపెనీ సమీపంలో వివస్త్రగా ఉన్న వృద్ధురాలిని చేరదీసి వస్త్రాలు ఇవ్వటంతో పాటు ఆశ్రమంలో చేర్పించారు. వివరాలలోకి వెళితే గుణదల ఉలవచారు కంపెనీ సమీపంలో ఒక వృద్ధురాలు ఉందని గుణదల పోలీసులకు సమాచారం అందింది. దీంతో గుణదల పోలీసులు వృద్ధురాలి వద్దకు చేరుకున్నారు. ఆమె తన వివరాలు తెలియ చేయలేని స్థితిలో ఉంది. దీంతో ఆమెకు వెంటనే నూతన వస్త్రాలు, ఆహారం అందించి ఆశ్రమంలో చేర్పించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ వెస్ట్: 90102 10386

Office mail : sakshiads@gmail.com

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పోలీసు, మున్సిపల్, ట్రాన్స్‌పోర్ట్, నేషనల్ హైవే, ఆర్అండ్‌బీ అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ .ఢిల్లీరావు ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన బ్లాక్ స్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై కమిటీ నివేదిక సమర్పించాలని కలెక్టర్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలను అరికట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినప్పటికీ ఇంకా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయన్నారు.

111 బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు..

నగరపాలక సంస్థ పరిధిలో 29, జాతీయ రహదారి పరిధిలో 55, ఆర్అండ్‌బీ పరిధిలోని 5 ప్రాంతాలతో కలిపి మొత్తం 89 ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మరో 22 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించామన్నారు. వీటిని పునఃపరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రమాదాలు తరచూ జరిగే ప్రాంతానికి సంబంధించి ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డీటీసీ పురేంద్రను ఆదేశించారు. కమిటీ సభ్యులు బ్లాక్ స్పాట్లను తనిఖీ చేసి 15 రోజుల్లోగా నివేదికలు సమర్పించాలన్నారు. విజయవాడ నగరంలో మరో 14 చోట్ల సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉందని, వాటిని సత్వరమే ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే హోర్డింగ్స్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారాలు నిర్వహించడం వలన ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందన్నారు. ఆక్రమణలపై టౌన్ ప్లానింగ్ విభాగం, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బందితో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి ఆక్రమణలు తొలగించాలన్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీసీపీ ఎం.సత్తిబాబు, డీటీసీ పురేంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



కలెక్టర్ ఢిల్లీరావుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై గురువారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద ముంపు నుంచి రక్షణ కల్పించేందుకు ప్రకాశం బ్యారేజీ ఎగువన రూ.7 కోట్లతో రిటైనింగ్ వాల్, రూ.50 లక్షల నిధులతో రెల్లి కులస్తులకు కమ్యూనిటీ హాలు, రూ.కోటి నిధులతో మోతీ మసీద్ షాదీఖానా నిర్మాణం, రూ.కోటి నిధులతో హజరత్ సయ్యద్ అలీ దర్గా అభివృద్ధి, రూ.91 లక్షల వ్యయంతో విద్యాధరపురం షాదీఖానా పునఃనిర్మాణం, రూ.27లక్షలతో మినార్ మసీద్ అభివృద్ధి, రూ.31లక్షలతో నూర్ మసీద్ ప్రాంగణంలో మదరసా భవనం నిర్మాణానికి అంచనాలు రూపొందించామన్నారు. ఆయా పనులను త్వరితగిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు.

దళిత శ్మశానవాటికకు అనువైన స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కలెక్టర్‌ను కోరారు. దీనితో పాటు కాపులకు సంక్షేమ భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఆచరణలోకి తేవాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే వెలంపల్లి కోరారు. సమావేశలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సాయంత్రం నీటి సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-1 నారాయణమూర్తి తెలిపారు. విద్యాధరపురంలోని డాక్టర్ కెఎల్ రావు మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్‌లోగల 11 ఎంజీడీ క్లియర్ వాటర్ సంప్‌ను శుభ్రపరచే ప్రక్రియలో భాగంగా 11 ఎంజీడీ ప్లాంట్‌ను బ్రేక్ డౌన్ చేస్తామన్నారు. ఈ క్రమంలో శనివారం నీటి సరఫరా పూర్తి చేసిన తరువాత ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు 11ఎంజీడీ ప్లాంట్‌ను నిలుపుదల చేయనున్నామని తెలిపారు. దీంతో శనివారం సాయంత్రం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

నీటి బంద్ ప్రాంతాలివే..

భవానీపురం లారీ స్టాండ్, ప్రియదర్శిని కాలనీ, హౌసింగ్‌బోర్డ్‌కాలనీ-1, హౌసింగ్‌బోర్డ్ కాలనీ-2, విద్యాధరపురం రామరాజ్యనగర్, నాలుగుస్తంభాల సెంటర్, బ్రహ్మంగారి మఠం-1, బ్రహ్మంగారి మఠం-2, చిట్టినగర్ పరిధిలోని టేనర్‌పేట, లంబాడీపేట కొండ ప్రాంతం, సారంగం ప్రాంతం, ఊర్మిళా సుబ్బారావు నగర్, జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, గొల్లపాలెం గట్టు, చిట్టినగర్, ఫ్రైజర్‌పేట.

డైరెక్ట్ వాటర్ సప్లయ్ ప్రాంతాలు

కెఎల్‌రావు నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, నాగమ్మ సత్రం, నైజాం గేట్, సొమ్మ థియేటర్ ప్రాంతం, ఫోర్‌మెన్ బంగ్లా, మిల్క్ ప్రాజెక్ట్ కొండ ప్రాంతం, వించిపేట, వంగవీటి మోహనరంగా(సితార) జంక్షన్ , రామరాజ్యనగర్ బూస్టర్, ఏకలవ్యనగర్, భవానీపురం హెచ్‌బీకాలనీలోని వెలంపల్లి కాలనీ, ఐరన్ యార్డ్, లక్ష్మీనగర్ కాలనీ, నులకపేట, దర్గా ఏరియా. ఆయా ప్రాంతాల పరిధిలోని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

వీఎంసీ నూతన భవనం పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): వీఎంసీ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటులోకి తీసుకురావాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం ఆయన అధికారులతో కలిసి భవనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం స్థితిగతులను, అందుబాటులోని మౌలిక సదుపాయాలు అధికారులను అడిగి తెలుసుకన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ వాణిజ్య ప్రయోజనాల కోసం కేటాయించాలని, వ్యాపారాల కోసం ప్రైమ్ స్పేస్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఫ్లోర్ 15 వేల చదరపు అడుగుల కలిగి ఉందని, ఒక్కో ఫ్లోర్‌కు రూ.2.5 కోట్ల నగరపాలక సంస్థ సాధరణ నిధులతో నిర్మిస్తున్నామని చెప్పారు. రెండో ఫ్లోర్‌లో నాలుగు నుంచి ఐదు డిపార్ట్‌మెంట్ల హెచ్‌వోడీలకు వేర్వేరుగా చాంబర్లను ఏర్పాటు చేస్తున్నామని, రెండు వందల మంది సామర్థ్యం కలిగిన కాన్ఫరెన్స్ హాల్‌ను నిర్మిస్తున్నామన్నారు. మూడో ఫ్లోర్ ఇంజినీర్ ఇన్ చీఫ్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించామని చెప్పారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble XII Addl. District And Sessions Judge : : Vijayawada
E.P. No. 41/2022 in O.S. No. 152/2018
Between :
Yerramaneni Jyothimai,
W/o. Poornachandra Rao, Hindu, Aged about 59 years, Properties, R/o. D.No. 24-5-8, P.V. Raju Street, Gandhi Nagar, Vijayawada ... D.H.r.
and
Kurmala Srinivas,
S/o. Sambasiva Rao, Hindu, aged about 48 years, Business, R/o. # 27-40-2, Gopala Krishnaiah Street, Governorpeta, Vijayawada. ... J.D.r.

పై నెంబరు గల గ్రంధములో డిక్రీ బాకీ వసూలు కొరకు ఆయిన కుర్మాల శ్రీనివాస్, S/o. సాంబశివరావు గారికి చెందిన వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో గల క్రింది వివరించిన షెడ్యూలు స్థిరాస్తిని పై నెంబరులో పై కోర్టు వారు ది. 14-11-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల నుండి సాయంత్రం గం॥ 5.00 ని॥లలోపు పై కోర్టులో బహిరంగ వేలం వేయుదురు. కావున యావన్మంది వేలంలో పాల్గొని ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం : Krishna District, Vijayawada District Registrar area, Vijayawada Sub-registrar area, Vijayawada Municipal Corporation area, Vijayawada, Vidhyadara Puram, Municipal Ward No. 1/3, Present Ward No. 1, Revenue Ward No. 1, Block No. 1, N.T.S. No. 6/2, Plot No. 33, 34, Assessment No. 604D/17, New Assessment No. 6496, D.No. 1-3/23-8/2, to an extent of 103 Sq. yards of house site with ground, first and second floor RCC construction being bounded by : **East :** Compound wall of this property on the side of the Property belongs to Kotturu Poornachandra Rao, **South :** Compound wall of this property on the side of the Property belongs to Kotta Girija Kumari, **West :** 10 Feet wide road, **North :** Property sold by Ch. Pitchamma to others.

D.H.R. value of the Property is Rs. 50,00,000/-
Amien Value of the Property is Rs. 60,00,000/-
వేలం తేదీ : 14-11-2023,
Further hearing Date : 24-11-2023
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
Sri Venkat Rao Madala, Advocate
Vijayawada, Cell : 92462 23338

48వ డివిజన్‌లో జగనన్న సురక్ష అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న డివిజన్ ఇన్‌చార్జి పెదబాబు, వైద్య సిబ్బంది

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ 48వ డివిజన్ ఇన్‌చార్జి అత్తులూరి పెదబాబు పిలుపునిచ్చారు. డివిజన్‌లో జగనన్న సురక్ష అవగాహన ర్యాలీని గురువారం కార్పొరేటర్ కార్యాలయం నుంచి ప్రారంభించారు. ముందుగా పెదబాబుకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ర్యాలీని కొనసాగించారు.

సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేట్టారన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ సర్వే నిర్వహించడంతో పాటు అనారోగ్య లక్షణాలు ఉన్న వారికి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.జ్యోతి అలేఖ్య, స్టాఫ్ నర్స్ ఆర్.జ్యోతి, మాణిక్యమ్మ, కుమారి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్, సోషల్ మీడియా నేరాలపై అవగాహన



చేరువ వాహనం ద్వారా అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలు, మోసాలపై చేరువ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, నెహ్రూ బొమ్మ సెంటర్‌లో చేరువ వాహనం ద్వారా గురువారం ప్రచారం చేశారు. సైబర్ ద్వారా జరిగే నేరాల అడ్డుకట్టకు నగర పోలీస్ కమిషనర్ టీకే రాణా అవగాహన కల్పించాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్టేషన్ పరిధిలో చేరువ వాహనం ద్వారా చిన్న చిన్న వీడియోలను ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. అదే విధంగా చిన్నారులకు ఎదురయ్యే గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ సైబర్, సోషల్ మీడియా కేంద్రంగా వివిధ రకాల మోసాలు జరుగుతున్నాయని, ఆయా మోసాల నుంచి ప్రజలు ఏ విధంగా బయటపడాలనే దానిపై చేరువ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. నేరాలు జరిగిన తర్వాత బాధపడే కంటే ముందస్తు జాగ్రత్తల ద్వారా సైబర్ నేరాల నుంచి జాగ్రత్త పడవచ్చునని చెప్పారు.

టీడీపీ నాయకుడు బండారు దిష్టిబొమ్మ దహనం



బండారు దిష్టిబొమ్మకు నిప్పు పెడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాకు టీడీపీ నేత బండారు సత్యనారాయణ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ సీపీ మహిళా ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మంత్రి రోజాపై బండారు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ విద్యాధరపురం వంగవీటి మోహనరంగా జంక్షన్‌లో గురువారం సాయంత్రం బండారు దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర వైఎస్సార్ సీపీ ఇచ్చిన పిలుపుతో ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని బండారు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, అత్తులూరి ఆదిలక్ష్మి, పడిగపాటి చైతన్యరెడ్డి, 50వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బంక విజయ, ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ మంజు భార్గవి తదితరులు పాల్గొని బండారు దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి తమ నిరసనను తెలిపారు.

నేడు వార్డు వలంటీర్లకు ఇంటర్వ్యూలు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని ఆయా వార్డు సచివాలయాల పరిధిలోని ఖాళీగా ఉన్న వార్డు వలంటీర్ల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇంటర్వ్యూలు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. ఆయా వార్డులకు సంబంధించిన దరఖాస్తుదారులు చిట్టినగర్‌లోని సర్కిల్-1 కార్యాలయంలోని జోనల్ కమిషనర్ చాంబర్లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని, ఇంటర్వ్యూలు హాజరయ్యేవారు తమ అర్హత, ధ్రువీకరణ పత్రాలతో రావాలన్నారు. వివరాలకు స్పెషల్ అధికారి 81859 33187 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 48 మందికి జైలు, జరిమానా

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం 1వ, 2వ, 4వ, 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 48 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పలు న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టగా, సంబంధిత న్యాయమూర్తులు వారికి జైలు, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. వారిలో ఒక వ్యక్తికి 15 రోజులు జైలు, రూ.10 వేలు జరిమానా, ఒక వ్యక్తికి 13 రోజులు జైలు, రూ.10 వేలు జరిమానా, ఒక వ్యక్తికి 10 రోజులు జైలు, రూ.10 వేలు జరిమానా, ఇద్దరు వ్యక్తులకు 05 రోజులు జైలు, రూ. 10 వేలు జరిమానా, ఒక వ్యక్తికి 03 రోజులు జైలు, రూ.10 వేలు జరిమానా, ఇద్దరు వ్యక్తులకు 02 రోజులు జైలు, ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా, ఒక వ్యక్తికి ఒక రోజు జైలు, రూ.10 వేలు జరిమానా, ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున జరిమానా, మిగిలిన 33 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

జగనన్న లే అవుట్లలో నిర్మాణాలు వేగవంతం చేయండి



మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): జగనన్న గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి, పేదలందరికీ జగనన్న ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన హౌసింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమీక్షించారు.

నగరానికి సంబంధించి లే అవుట్లలో లబ్ధిదారుల వివరాలు, గృహ నిర్మాణాల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. సమావేశంలో అదనపు కమిషనర్(ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, హౌసింగ్ పీడీ, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఉపాధ్యాయ రంగంలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులను తీర్చిదిద్దాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో గుంటూరు ప్రధాన కార్యాలయంగా నిర్వహిస్తున్న కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రతిభా పురస్కారాల మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు లెక్కకు మించి నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ప్రధానంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నాడు-నేడు పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిందన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2008 నుంచి నిర్వహిస్తున్న ఈ ట్రస్ట్ కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లాలో చేయడం ఇదే ప్రథమన్నారు. ఈ సందర్భంగా పలు కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులను సత్కరించి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.శ్రీనివాసరావు, సుందరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలు



పటమట(విజయవాడతూర్పు): విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్, బీమా రంగాల్లో ఉపాధి అవకాశాలు మరిన్ని పెరుగుతున్నాయని, వాటిని అందిపుచ్చుకునేలా తగిన శిక్షణ పొందాలని బజాజ్ ఫిన్ సర్వ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ పల్లవి గ్రంధాలిక తెలిపారు. స్టెల్లా కళాశాలలో బజాజ్ ఫిన్ సర్వ్ ఆధ్వర్యంలో గురువారం కామర్స్ విద్యార్థులకు నిర్వహించిన సర్టిఫికెట్ ప్రోగామ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అధికారి డాక్టర్ లీన కద్రస్, డాక్టర్ లావణ్య, ఎంబీఏ ఫ్యాకల్టీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర ఎనలేనిది

మధురానగర్(విజయవాడసెంట్రల్): సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర ఎనలేనిదని 27వ డివిజన్ కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి అన్నారు. స్థానిక దుర్గాపురంలో అంతర్జాతీయ టీచర్స్ డే సందర్భంగా బీఆర్టీఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె గురువుల ప్రాముఖ్యతను వివరించారు. మనకు విద్యాబుద్ధులు నేర్పి అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన గురువులను సత్కరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అనంతరం ఎస్‌టీవీఆర్ నగరపాలకసంస్థ పాఠశాల ఉపాధ్యాయులు సూర్యప్రభ, కల్యాణి, మాణిక్యంలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కె.రాము, బి.వసంతకుమార్, జి.ఏడుకొండలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం
పాత శివాలయం, వన్‌టౌన్, విజయవాడ-1. ఎన్.టి.ఆర్. జిల్లా

టెండరు -కం-బహిరంగ వేలం ప్రకటన
ది. 12-10-2023 గురువారం ఉదయం 11.00 గంటలకు

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ అర్బన్, రథం సెంటర్, వన్‌టౌన్‌లో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఈ క్రింది తెలిపిన షెడ్యూల దాఖల టెండరు - కం - బహిరంగ వేలం కోరబడుచున్నవి. టెండరు దారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, టిన్ నెంబర్, పాన్ నెంబర్ మరియు వస్తు సేవల పన్ను ఖాతా నెంబర్ (జి.యస్.టి) కలిగిన కార్డు నకళ్లను దేవస్థానము కార్యాలయము నందు సమర్పించి ఈ క్రింది తెలిపిన టెండరు ధరావతులను డి.డి. రూపంలో చెల్లించి మరియు టెండరు షెడ్యూళ్ళ కొరకు రూ. 500/-లు నగదు చెల్లించి టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును.

షెడ్యూలు

క్ర.సం.	షాపు నెం.	డోర్ నెం.	షుమారు కొలతలు	ప్రథమ ధరావత్తు	లైసెన్స్ కాలపరిమితి
1.	3	11-49-156	13x38.5 చ.అ.	రూ. 1,00,000	స్వాధీన పరచిన తేదీ నుండి 3 సం॥లకు
2.	కొబ్బరి చెక్కలు మింజువలె సగం చిప్పలు ప్రోగుచేసుకొని తీసుకొనే హక్కునకు			రూ. 50,000	స్వాధీన పరచిన తేదీ నుండి 1 సం॥నకు
3.	చెప్పుల స్టాండ్ (తూర్పు, ఉత్తర భాగమున)లైసెన్సు హక్కునకు			రూ. 50,000	స్వాధీన పరచిన తేదీ నుండి 1 సం॥నకు

ముఖ్యమైన షరతులు : 1. ఈ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నత అధికారుల వారి ఆమోద ఉత్తర్వులకు లోబడి జరుపబడుచున్నది. 2. హెచ్చుపాటదారుని పేరు పాటను కొట్టివేసిన వెంటనే ప్రథమ ధరావత్తు కాకుండా 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా బ్యాంకు నగదు ద్వారా 3 రోజుల లోపల చెల్లించే నిర్ణయము. 3. హెచ్చు పాటదారుని పేరున డిపార్టుమెంటు వారి నుండి ఆమోదపు ఉత్తర్వులు ఇచ్చిన పిదప మిగిలిన 6 నెలల అద్దెను చెల్లించి, షెడ్యూలు ఆస్తిని తమ స్వంత ఖర్చున లైసెన్సు హక్కులకు రిజిష్టర్ చేయించి షాపును స్వాధీనపరచుకొనే నిర్ణయము. 4. తూర్పు, ఉత్తరభాగాన గల చెప్పుల స్టాండ్ నందువిడిచిన చెప్పులను భద్రపరచి తిరిగి ఇచ్చుట దేవస్థానమునకు సంబంధించిన చెప్పుల స్టాండ్ నందు చెప్పులు పెట్టుకొనుటకు ఒక జతకు రూ. 2/-లు చొప్పున వసూలు చేసుకునే హక్కు మాత్రం. 5. సదరు సంస్థ హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ సంబంధించినది అయి వుండటం వల్ల హిందువులు మాత్రమే పాటలు నందు పాల్గొను నిర్ణయము. 6. టెండరు షెడ్యూలు తీసుకునే కాలపరిమితి తేది. 28-9-2023 గురువారం నుండి తేది. 11-10-2023 బుధవారం వరకు. 7. టెండర్లు స్వీకరణ గడువు తేది. 12-10-2023 గురువారం ఉదయం 9-00 గం॥ల నుండి 10-30 ని॥ల వరకు. టెండర్ బాక్స్ తెరచు సమయం, తేదీ. 12-10-2023 గురువారం ఉదయం 11-00 గం॥లకు జరుగు బహిరంగ వేలము తరువాత.

షరా : పాట షరతులు, ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

విజయవాడ-1 — సం/- కె. నాగరాజు
ది. 28-9-2023 — కార్యనిర్వహణాధికారి

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ విఘ్నేశ్వర రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం
(పాత శివాలయం), వన్‌టౌన్, విజయవాడ-1. ఎన్.టి.ఆర్. జిల్లా

టెండరు -కం-బహిరంగ వేలం ప్రకటన
ది. 12-10-2023 గురువారం ఉదయం 11.00 గంటలకు

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ అర్బన్, రథం సెంటర్, వన్‌టౌన్‌లో వేంచేసి యున్న శ్రీ విఘ్నేశ్వర రమాసహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానమునకు ఈ దిగువ ఉదహరించిన షాపుల నందు వ్యాపారం చేసుకొను లైసెన్సునకు ది. 12-10-2023 గురువారం ఉదయం 11-00 గం॥లకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో దేవస్థాన ప్రాంగణం నందు, టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించు సందర్భమున పాటదారులు గమనించవలసిన షరతులు.

క్ర.సం.	వివరములు	విస్తీర్ణము	ధరావత్తు సొమ్ము	లైసెన్స్ కాలపరిమితి
1.	షాపు నెం. 7, డోర్ నెం. 27-17-35, పెద్దిభొట్ల వారి వీధి, విజయవాడ.	9x15=135 చ.అ.	రూ. 20,000	అప్పగించిన నాటి నుండి మూడు సంవత్సరములు
2.	షాపు నెం. 8, డోర్ నెం. 27-17-35, పెద్దిభొట్ల వారి వీధి, విజయవాడ.	9x15=135 చ.అ.	రూ. 20,000	అప్పగించిన నాటి నుండి మూడు సంవత్సరములు

ముఖ్యమైన షరతులు :
1. ఈ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నత అధికారుల వారి ఆమోద ఉత్తర్వులకు లోబడి జరుపబడుచున్నది. 2. హెచ్చుపాటదారుని పేరు పాటను కొట్టివేసిన వెంటనే ప్రథమ ధరావత్తు కాకుండా 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా బ్యాంకు నగదు ద్వారా 3 రోజుల లోపల చెల్లించే నిర్ణయము. 3. హెచ్చు పాటదారుని పేరున డిపార్టుమెంటు వారి నుండి ఆమోదపు ఉత్తర్వులు ఇచ్చిన పిదప మిగిలిన 6 నెలల అద్దెను చెల్లించి, షెడ్యూలు ఆస్తిని తమ స్వంత ఖర్చున లైసెన్సు హక్కులకు రిజిష్టర్ చేయించి షాపును స్వాధీనపరచుకొనే నిర్ణయము.5. సదరు సంస్థ హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ సంబంధించినది అయి వుండటం వల్ల హిందువులు మాత్రమే పాటలు నందు పాల్గొను నిర్ణయము. 5. టెండరు షెడ్యూలు తీసుకునే కాలపరిమితి తేది. 28-9-2023 గురువారం నుండి తేది. 11-10-2023 బుధవారం వరకు. 6. టెండర్లు స్వీకరణ గడువు తేది. 12-10-2023 గురువారం ఉదయం 9-00 గం॥ల నుండి 10-30 ని॥ల వరకు. టెండర్ బాక్స్ తెరచు సమయం, తేదీ. 12-10-2023 గురువారం ఉదయం 11-00 గం॥లకు జరుగు బహిరంగ వేలము తరువాత.

షరా : పాట షరతులు, ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

విజయవాడ-1 — సం/- కె. నాగరాజు
ది. 28-9-2023 — కార్యనిర్వహణాధికారి